క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

గన్నేరువరం: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో బీజేపీ నాయకులు ఆదివారం కలిశారు. మండలంలోని వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు సొల్లు అజయ్‌వర్మ, మండల మాజీ అధ్యక్షుడు నగునూరి శంకర్, తాళ్లపల్లి పర్శరామ్‌గౌడ్, బూట్ల జగన్, గడ్డం సుమిత్ రెడ్డి పాల్గొన్నారు.

సన్మానం



ప్రశంసా పత్రాలు ఇస్తున్న లింగమూర్తి

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల కళాకారులకు భాషా సాంస్కృతిక శాఖ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి పౌరాణిక, జానపద కళాజాత కార్యక్రమంలో భాగంగా సుందరగిరి, లంబాడిపల్లి, సీతారాంపూర్, ఇందుర్తి, చిగురుమామిడి గ్రామాలకు చెందిన కళాకారులను వీరబ్రహ్మంగారి దివ్యచరిత్ర నాటక ప్రదర్శన చేసినందుకు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, నిర్వాహకుడు వలస సుభాష్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పర్శరాములు, కళాకారుల సంఘం బాధ్యులు కుతాడి కొమురయ్య, ముసాపురి సంపత్, లోకిని పోచయ్య, రాములు, శ్రీకాంత్, లింగం, కుమారస్వామి పాల్గొన్నారు.

డోలక్ కళాకారుడికి..



ప్రశంసా పత్రం అందుకుంటున్న రాజ్‌కుమార్

చొప్పదండి: పట్టణానికి చెందిన డోలక్ కళాకారుడు గాజుల రాజ్‌కుమార్ కరీంనగర్ కళాభారతిలో జరిగిన పదిగంటల నిర్విరామ ఆధ్యాత్మిక భజన కార్యక్రమంలో పాల్గొన్నాడు. డోలక్ వాయిద్యంతో ఆకట్టుకోగా శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు. సల్వాజీ ఈవెంట్స్, కళా రవళి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు భజన కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌కుమార్ ప్రతిభ గుర్తించి సన్మాన పత్రం అందించారు.


బహుమతి ప్రదానం



సభ్యులను సన్మానిస్తున్న సీఐ రామకృష్ణ, నిర్వాహకుడు రాజు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రాజుయాదవ్ సమక్షంలో శనివారం ఉట్టికొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. భారత యూత్ అసోసియేషన్ వడ్డెర సంఘం యూత్ విజేతలుగా నిలిచారు. ఆదివారం విజేతలకు టౌన్ సీఐ రామకృష్ణ రూ.10,116 బహుమతి అందజేసి యువకులను అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు రాజుయాదవ్, వడ్డెర సంఘం యువకులు పల్లపు పృథ్వీరాజ్, పోశెట్టి, మహేశ్, కుమార్, చల్లా శ్రీకాంత్, కుమార్, సాంబశివతేజ, ఈశ్వర్, అజయ్, పవన్, రాజేందర్, చక్రి, జగదీశ్, శ్రీధర్, మహేశ్, లక్కి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



జమ్మికుంట: పట్టణంలోని దుర్గా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ప్రముఖ డాక్టర్ విజేతరెడ్డి వంద మందికి వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌గౌడ్, హేమంత్‌గౌడ్, హాస్పిటల్ సిబ్బంది వినీత్, సంపత్‌రావు, మధుకర్ పాల్గొన్నారు.

డబుల్.. ట్రబుల్

- ఇష్టానుసారంగా నిర్మాణం
- రోడ్డు పక్కన ప్రమాదకర బావులను పట్టించుకోని వైనం
- రవాణా కష్టాలకు మోక్షం లభించాలని ఎదురుచూస్తున్న ప్రజలు



గుండ్లపల్లి వద్ద బావి పక్కన కుంగిన రోడ్డు

గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి వయా మండలకేంద్రం గన్నేరువరం మీదుగా రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు రూ.71 కోట్లతో చేపట్టిన డబుల్ రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఈ రహదారిపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర ఆరోపణలు చోటుచేసుకుంటున్నాయే తప్పా రహదారికి పూర్తి మోక్షం లభించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరయిన రోడ్డు పనులు ఎందుకు పూర్తి చేయడంలేదని బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నిస్తుండగా, పదేళ్లలో మీరేం చేశారని కాంగ్రెస్ నాయకులు ప్రతి విమర్శలు చేస్తున్నారు. గుండ్లపల్లి నుంచి గునుకులకొండాపూర్ వరకు బీటీ పనులు పూర్తి చేయగా, గునుకులకొండాపూర్ నుంచి జంగపల్లి వరకు కంకర పనులు చేపట్టారు. ఇక్కడి నుంచి మైలారం క్రాసింగ్ వరకు రోడ్డు విస్తరణకు మట్టి పోస్తున్నారు. ఈ పనులు ఏడాదిన్నరగా సాగుతునే ఉన్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ ఎక్కడ రోడ్డు నిబంధనలు పాటించడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నా పట్టించుకునే అధికారులు, చర్యలు కరువయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మూలమలుపుల వద్ద, రోడ్డు పక్కన బావుల వద్ద రక్షణ చర్యలు చేపట్టకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గునుకులకొండాపూర్ సమీపంలో బావివద్ద బీటీ రోడ్డు కుంగిపోగా, ఈ రహదారి పక్కన ఉన్న మరో బావి వద్ద కంకర బావిలోకి కొట్టుకుపోయింది. ఇంకో బావి వద్ద ఎలాంటి రక్షణ చర్యలు ఏర్పాటు చేయలేదు. దీంతో పనులు జరుగుతున్న రోడ్డుతో పాటు అటు గుంతలమయమైన రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



రోడ్డు పక్కన బావి వద్ద హెచ్చరిక బోర్డు లేని వైనం



గుండ్లపల్లి వద్ద కోతకు గురైన తాత్కాలిక రోడ్డు



గునుకులకొండాపూర్‌లో రోడ్డు పక్కన బావి కారణంగా ఏర్పడిన బుంగ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థులు



శంకరపట్నం: సానియా, ఆదిదుర్గ

శంకరపట్నం: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సానియా, ఆదిదుర్గ ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్‌లో శనివారం జిల్లా స్థాయి పోటీల్లో ఇద్దరు అత్యుత్తమ ప్రతిభకనబరిచారని, 18, 19వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థినులను హెచ్‌ఎం సుభాశ్, పాఠశాల అభివృద్ధి దాతలు తనుకు ఓంకారం, గాజుల శ్రీనివాస్, సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత హర్షం వ్యక్తం చేశారు.

సైదాపూర్: మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రామస్వామి ఆదివారం తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో బొడిగె లహరి, మండల ప్రగతి, పెద్ది సాత్విక ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం రామస్వామి, పీడీ నిర్మల, భాస్కర్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని సూచించారు.

సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి: మండల పరిధిలోని రుక్మాపూర్ శివారు సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్‌లోని క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించగా విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. అండర్ 20 విభాగంలో వంద మీటర్ల పరుగు పందెంలో గణేశ్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, లాంగ్ జంప్‌లో విష్ణువర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 16 విభాగంలో హైజంప్‌లో అభిలాశ్ గోల్డ్ మెడల్ సాధించగా, మూడు, ఐదు కిలోమీటర్ల నడకలో రోషన్ ప్రథమ స్థానం సాధించాడని, విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారని అభినందించారు.

అఖిల భారత యాదవ మహాసభ ర్యాలీ




ర్యాలీలో యాదవ మహాసభ నాయకులు

కరీంనగర్: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లో కలశ యాత్ర ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ మీదుగా భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ స్కూల్ వరకు కొనసాగింది. ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలతో పాటు కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన సమావేశంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 1962 భారత్ చైనా యుద్ధంలో 3వేల మంది చైనా సైనికులను ఎదుర్కొని 1400 మందిని మట్టుపెట్టి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీరయోధుల స్మారకార్థం ఈ యాత్ర జరుగుతుందన్నారు. యాదవ వీరయోధుల స్మారకార్థ అహిర్ (యాదవ్) రేంజ్ మెంట్ స్థాపన కోసం బీహార్ నుంచి ప్రారంభమైన 122 రోజుల కలశ యాత్ర ఇప్పటికే 28 రాష్ట్రాల దాటి ఈనెల 9న నారాయణపేట వద్ద తెలంగాణలో ప్రవేశించి ఆదివారం కరీంనగర్‌కు చేరుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సభ్యులు, నాయకులు నక్క మహేశ్, సందేవేని మహేందర్, ఓదెలు, సొగాని కొమురయ్య, సత్యనారాయణ, జంగిలి ఐలేందర్, రవీందర్, మర్రి శ్రీనివాస్, చెర్ల పద్మ, గీతాంజలి, మల్లేశం, కొమురయ్య, మల్లేశ్, కె.మల్లేశ్, శ్రీనివాస్, సువేన్, సంపత్‌కుమార్, చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

కరీంనగర్: తెలంగాణ ప్రజలకు మార్వాడీలు క్షమాపణ చెప్పాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మొండా మార్కెట్లో ఒక దళిత యువకుడిని కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొట్టిన మార్వాడీలకు కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బీజేపీ నాయకులు మద్దతు ఇచ్చారని అన్నారు. తెలంగాణ యువకులను కించపరుస్తూ కొడుతుంటే మార్వాడీలకు వత్తాసు పలకడంపై మండిపడ్డారు. తెలంగాణ కళాకారులను టార్గెట్ చేసి అరెస్ట్ చేస్తే ఊరుకునేది లేదని, ఇప్పటికైనా మార్వాడీలు, గుజరాతీ, రాజస్థాన్ వ్యాపారులు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే పెద్దఎత్తున ఉద్యమం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్‌పీఐ నాయకులు శ్రీనివాస్, మీరియా, అజయ్, కొమురయ్య, అశోక్‌రెడ్డి, చంద్రకాంత్, పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



జమ్మికుంట: పట్టణంలోని విజ్డమ్ జూనియర్ కళాశాల 2001–03 సీఈసీ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత అందరూ ఒక్కచోట చేరి చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన అధ్యాపకులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దబ్బెట రవీందర్, వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, కరస్పాండెంట్ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, కాంతాల మల్లారెడ్డి, అధ్యాపకులు రమేశ్, కిషన్‌రెడ్డి, మొగిలి, లక్ష్మీకాంత్, రాజేందర్, రాజశేఖర్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీ




నూతన కార్యవర్గ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గిన్నారపు మహేందర్, ఉపాధ్యక్షుడిగా గురుకుంట్ల రాజు, కోశాధికారిగా ఇల్లందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శిగా ఇల్లందుల చందు, గౌరవ అధ్యక్షులుగా ఇల్లందుల రమేష్, మునిగాల సారయ్య, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, శ్రీకాంత్, మహేష్, రాజేష్, రాజ్‌కుమార్, వినోద్ కుమార్, మోహన్, రాకేష్, పెద్దరాయుడు, కళ్యాణ్, అక్షయ్, వెంకట వంశీ ఎన్నుకున్నారు.

నియామకం

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజూరాబాద్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మార్త రవీందర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. చారి మాట్లాడుతూ.. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలపై ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా పేరాల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా ఈవీఆర్ నర్సయ్య, కోశాధికారి ఏ. బాపురెడ్డి, నాయకులు బొంగోని రాజమౌళి, ఎం. రాజమౌళి, రావుల రఘుపతి, బి.గంగరాజులు, మండ కనకయ్య, రంగు పండరి, గోలి ఉపేందర్, వైకే స్వామి, కెపి రెడ్డి, బి. మొగిలి, పి. మల్లయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



హుజూరాబాద్: శంకరపట్నంలో సెప్టెంబర్ 6న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కదిరె రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ప్రతి భవన నిర్మాణ కార్మికులను కలసి మహాసభల విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. మూడేళ్లలో యూనియన్ పోరాటాలు, బలం, బలహీనతలు, నూతన కమిటీ ఏర్పాటు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ చట్టం, సెస్ యాక్ట్, అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం రక్షణపై మహాసభలో తీర్మానాలు చేయనున్నామని తెలిపారు. నాయకులు వెంకన్న, పళ్ల తిరుపతి,రాజకుమారి, చక్రపాణి, సారయ్య, శ్యాం సుందర్, మహేందర్ పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు



జమ్మికుంట: పట్టణంలోని పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వద్ద యూరియా కోసం ఆదివారం రైతులు బారులు తీరారు. యూరియా లోడ్ రావడంతో రైతుల లైన్‌లో నిల్చోగా రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. మరికొంత మంది రైతులు యూరియా దొరక్క వెనుదిరిగారు. పీఏసీఎస్ సీఈవో రవీందర్‌ను వివరణ కోరగా యూరియా బస్తాలు రాగానే వెంటనే రైతులకు అందిస్తున్నామని, రెండు రోజుల్లో మరో లారీ లోడ్ వస్తుందని అందరికీ సర్దుబాటు చేస్తామని తెలిపారు.



వీణవంక: మండలంలోని కోర్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన నుంచి వాటర్ ప్లాంట్ వరకు వెళ్లే దారి వర్షం కురిసిన ప్రతిసారి అధ్వానంగా మారుతోంది. సీసీరోడ్డుపై నీరు నిలవడంతో వాహనదారులు, ప్రయాణికులతోపాటు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మధుకర్, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం : 9160603080

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న తిరుపతిగౌడ్

చిగురుమామిడి: మండలంలోని అన్ని గ్రామాల్లో 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతిగౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాల్లో పాపన్నగౌడ్ విగ్రహాలు, ఫొటోలకు పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించాలని, బహుజన నాయకులను ఆహ్వానించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ముంజ ప్రకాశ్‌గౌడ్, మండల ప్రచార కార్యదర్శి పచ్చిమట్ల శ్రీనివాస్, సుందరగిరి గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్‌కుమార్, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చంద్రయ్య, ఆయా గ్రామాల నాయకులు తాళ్లపల్లి కిరణ్, కక్కర్ల వీరాకుమార్, సత్తయ్య, శ్రీనివాస్, మహేందర్, సురేశ్, ముంజ చంద్రయ్య పాల్గొన్నారు.



అపు'రూపం' సూర్యాస్తమయం

వీణవంక: మండలంలోని కనపర్తి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం సాయంత్రం వేళ కనువిందు చేసింది. సూర్యుడు అస్తమిస్తుండగా గుడి వెనుక వైపు అగుపించిన బంగారు వర్ణం దృశ్యాన్ని ఓ గ్రామస్తుడు ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.

వృద్ధురాలి అదృశ్యం



పెగుడ మల్లవ్వ

గంగాధర: మండలంలోని మధురానగర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు పెగుడ మల్లవ్వ అదృశ్యం కాగా ఆదివారం కేసు నమోదు చేశామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, సోదరుడు ఈరవేణి రాయమల్లు ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

ఎమ్మెల్యే పరామర్శ

హుజూరాబాద్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బొడిగె సందీప్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులున్నారు.

రోడ్డు పక్కన ఆవు కళేబరం



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ శివారులో ఆదివారం చనిపోయిన ఆవును వ్యాన్‌లో నుంచి పడేశారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వ్యాన్‌లో ఆవులను తరలిస్తుండగా చనిపోయి ఉంటుందని, ఆవును చెట్టుకు కట్టేసినట్టు మెడలో తాడు ఉందన్నారు. గతంలో మొలంగూర్‌లోని వ్యవసాయబావుల వద్ద ఉన్న గేదెలు, ఆవులను దొంగలు ఎత్తుకెళ్లారు. పశువుల వ్యాపారుల పనేనా లేక దొంగల పనా అన్నది తేలాల్సి ఉంది.

ఒకే ఈతలో 4 గొర్రె పిల్లలు



గన్నేరువరం: ఒకే ఈతలో నాలుగు గొర్రె పిల్లలకు జన్మనిచ్చిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఒకటి, రెండు, మూడు పిల్లలకు జన్మనివ్వడం సాధారణం. మూడికే ఎల్లయ్యకు చెందిన గొర్రె మొదటి ఈతలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చిందని ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు.

దుష్ప్రచారం నమ్మొద్దు

శంకరపట్నం: గ్రామల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని కేశవపట్నం ఎస్సై శేఖర్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. మండపాల వద్ద భద్రతా, బందోబస్తు ఏర్పాటు చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే దుష్ప్రచారం నమ్మొద్దని సూచించారు.

చెక్కులు పంపిణీ

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెక్కులు అందజేశారు. మొత్తం రూ.5లక్షల 30 వేల విలువైన చెక్కులు అందచేసినట్లు తెలిపారు. నాయకులు శ్రవణ్‌నాయక్, మూల రవీందర్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, షబానా మహమ్మద్, నదీమ్, మాసుంఖాన్ తదితరులు పాల్గొన్నారు.